

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 230 గురువారం 07 మే 2026 పేజీలు 8 వెల : 05




# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

## కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్

- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ,మే6 :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ?

02



# రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

- బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి
- మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ



2 లో

హైదరాబాద్,మే6 :
రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు.
సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు.

## రైతు డిక్లరేషన్ ..

# ఓ బోగస్ పత్రం

### రైతులను వంచించిన రేవంత్, రాహుల్

- రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది
- కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం
- బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం
- రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



2లో..

వరంగల్,మే6 :
రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్

## ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని

# పట్టించుకోబోమంటే కుదరదు

- విద్య ద్వారా సమానత్వం సాధ్యం: కవిత
- ఉచిత విద్య ప్రభుత్వ బాధ్యత
- ప్రైవేట్ స్కూళ్లు వ్యాపార ధోరణి
- ఫీజుల దోపిడీ ఆపాలి
- కమిషన్ రిపోర్ట్ అమలు కాలేదు
- 65--75% విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలో
- కార్పొరేట్ స్కూళ్లపై నియంత్రణ అవసరం
- ఫీజులు పెంచొద్దని డిమాండ్
- సీఎం చర్యలపై ప్రశ్నలు




2లో..

హైదరాబాద్:
విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు.



మిగతాది 2లో

# రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

- కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి
- మంత్రి సీతక్క డిమాండ్

హైదరాబాద్,మే6 :
కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు.



# రైతులను ముంచి.. ఇప్పుడు మొసలి కన్నీరు

- కెసిఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ,మే6 :
కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



# రైతుల కన్నీళ్లలో రేవంత్ కొట్టుకు పోవడం ఖాయం

## వరంగల్ రైతు సంగ్రామ సభలో సత్యవతి రాథోడ్

వరంగల్,మే6 :
కేసీఆర్ పాలన రైతాంగానికి స్వర్ణయుగమని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. రైతుబిడ్డగా వ్యవసాయాన్ని పండుగ చేసే విధంగా కేసీఆర్ పాలన కొనసాగిందని అన్నారు.

2 లో

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

# 17వ ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు



అమరావతి,మే6 :
రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కడపలో అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును చేపట్టనుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత



2లో..

చెన్నై,మే6 :
టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం.



## ఐపీఎస్ సుమతికి వేధింపులు..

# పోకిరీలకు దిమ్మతిరిగే షాక్

హైదరాబాద్:
నగరంలో పోకిరీల ఆట కట్టించేందుకు మల్కాజ్‌గిరి సీపీ సుమతి సరికొత్త ప్రయోగం చేశారు. కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్నారు. దీంతో, సుమతిని చుట్టుముట్టిన పోకిరీలు.. వేధింపులకు గురి చేశారు. వస్తావా? రేటెంత? అంటూ ఐపీఎస్‌నే వేధింపులకు గురిచేశారు.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

మొదటిపేజీ తరువాయి

దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

మొదటిపేజీ తరువాయి

బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవీకే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

## గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు.

శివధర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు

**– రౌండ్ టేబులు సమావేశంలో కవిత**

ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా టిడిపి పాలన

ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన మోసాన్ని వైసీపీ నేతలే స్వయంగా ఒప్పుకున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు.

బుధవారం ఒంగోలులో టీడీపీ పార్లమెంట్ నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, నేతలు పాల్గొన్నారు. ఈ

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.

ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

## రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

మొదటిపేజీ తరువాయి

ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే

తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నెల్లూరులో మహానాడుకు భారీగా ఏర్పాట్లు

## మహానాధు సభాస్థలి వద్ద మంత్రుల భూమిపూజ

ఈ నెల 27వ తేదీ నుంచి 29 వరకు తెలుగుదేశం మహానాడు నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేయనున్నారు.కోవూరు నియోజకవర్గం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు ఏర్పాట్లకు వైభవంగా భూమి పూజ జరిగింది. ఏపీతో పాటు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు, నేతలు, శ్రేణులు తరలి రానున్నారు. భూమి పూజలో ఎంపీ వేమిరెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణ, నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు రాష్ట్ర నేతలందరూ జిల్లాలోనే ఉంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. భవిష్యత్తుతరాలకు ఉపయోగపడేలా తీర్మానాలు ఉంటాయన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. బహిరంగసభకు 7 లక్షలకు పైగా కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. నెల్లూరులో మొదటిసారి మహానాడు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2200 ఎకరాల స్థలం ఉందని.. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం కనిపిస్తోందన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. అందర్నీ సమన్వయం చేస్తూ, సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామని మంత్రి వెల్లడించారు.'మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గత ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తామే గెలుస్తామంటూ ప్రగల్భాలు పలికారు. ఒక్క స్థానంలోనూ వైసీపీని గెలిపించలేక పోయారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈసారైనా కనీసం ఒక స్థానాన్ని గెలిపించే దమ్ము నీకుందా?.. దమ్ముంటే గెలిపించి చూపించు' అంటూ కాకాణికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సవాల్ విసిరారు.

# రైతుల కన్నీళ్లలో రేవంత్ కొట్టుకు పోవడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు రాబందు పాలన అని విమర్శించారు. రైతు కన్నీళ్లలో రేవంత్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. హనుమకొండలో బీఆర్ఎస్ చేపట్టిన రైతు సంగ్రామ సభలో సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు బాగుండాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం ఆగమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రెండున్నరేళ్లలో వెయ్యి మంది రైతులు చనిపోయారని తెలిపారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన గడ్డ వరంగల్ అని తెలిపారు. బీఆర్ఎస్ సభ పెడతామంటే కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతుందని అన్నారు. కేసీఆర్ జగిత్యాలలో మీటింగ్ పెడితే అదే సమయానికి రేవంత్ రెడ్డి మీటింగ్ పెట్టారని తెలిపారు. కానీ రేవంత్ సభ అట్టర్ ఎ÷-లాప్ అయ్యిందని విమర్శించారు. ఒక్క ఎకరానికి రైతు భరోసా వేసి అలయ్ బలయ్ చేసుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులను పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రైతులకు కేసీఆర్ రూ.72వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. వరంగల్ జిల్లాలో చివరి భూముల వరకు కేసీఆర్ నీళ్లిచ్చారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాను కేసీఆర్ సస్యశ్యామలం చేశారని అన్నారు.

## ఐపీఎస్ సుమతికి వేధింపులు.. పోకిరీలకు దిమ్మతిరిగే షాక్

మొదటిపేజీ తరువాయి

అనంతరం, దాదాపు 40 మంది పోకిరీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఐపీఎస్ అధికారిణినే ఇంత వేధించారు అంటే అత్యవరస పరిస్థితుల్లో అర్ధరాత్రి బయటకు వెళ్ళే సాధారణ మహిళల పరిస్థితి ఏంటి? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

మల్కాజ్‌గిరి సీపీ సుమతి తన మార్క్ చూపించారు. దిల్‌సుఖ్‌నగర్‌లో పోకిరీలకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. సీపీ సుమతి మంగళవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము 3.30 వరకు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా కామన్ లేడీలా అర్ధరాత్రి రోడ్డుపై నిల్చున్నారు. ఈ సందర్భంగా అధికారి సుమతిని పోకిరీలు చుట్టుముట్టారు. 'వస్తావా? రేటెంత?' అంటూ అసభ్య పదజాలంతో వేధించారు. దీంతో, దాదాపు 40 మంది ఆకతాయిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, స్పెషల్ ఆపరేషన్‌లో పట్టుబడ్డ వారంతా విద్యార్థులు, ఉద్యోగార్థులు కావడం గమనార్హం. వీరిలో పలువురు గంజాయి మత్తులో ఉన్నట్లు సమాచారం. 40 మంది పోకిరీలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు

మొదటిపేజీ తరువాయి

ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. "ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవే. వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయి. రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలి.

తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా?" అని కవిత ప్రశ్నించారు.

## రైతులను ముంచి.. ఇప్పుడు మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు

మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహూల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ

కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు హర్షనీయం.

## మరి మిగతా అంశాల మాటేమిటి? ప్రశ్నించిన తులసి రెడ్డి.

వేంపల్లె కదిలించే వార్త మే 06 విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము రాష్ట్ర విభజన జరిగిన 6 నెలల లోపల ఆంధ్రప్రదేశ్లో కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ఎప్పుడో ఆంధ్రప్రదేశ్లో విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు అయి ఉండేది. దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడంతో గత 11 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లో కొత్త రైల్వే జోన్ ఏర్పాటు కాలేదు. ఎట్టకేలకు 11 సంవత్సరాల తర్వాత అయినా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. అదేవిధంగా విభజన చట్టంలో పేర్కొని అమలు కాకుండా ఉన్న మిగతా అంశాలను కూడా అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 1. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదాను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 2. విభజన చట్టంలో సెక్షన్ 46,సబ్ సెక్షన్ 3 ప్రకారము రాయలసీమకు, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలి.కానీ ఇంతవరకు అమలు కాలేదు . దీనిని వెంటనే అమలు చేయాలి. 3. విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము రాష్ట్ర విభజన జరిగిన ఆరు నెలల లోపల కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలి. ఇంతవరకు నిర్మించలేదు. దీనిని నిర్మించాలి. 4. విభజన చట్టంలో 13వ షెడ్యూల్లో దుగరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవును 2018 కల్లా నిర్మించాలని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. కానీ నిర్మించలేదు. వెంటనే నిర్మించాలి. 5. రాయలసీమ సమగ్ర అభివృద్ధిని



దృష్టిలో పెట్టుకొని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కడప రాయచోటి మదనపల్లి బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసింది.కడప నుంచి పెండ్లిమర్రి వరకు పూర్త యింది. తర్వాత నిలిచిపోయింది. ఈ పనులు వెంటనే పునః ప్రారంభించాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం,కదిరి ప్రసాద్ గౌడ్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తో పిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లిలో తీరనున్న నీటి కష్టాలు.

- రంగంలోకి దిగిన టీడీపీ నేతలు
- నలుగు మోటార్లకు మరమ్మతులు.
- తాగునీరు విడుదల చేసిన మండల కన్వీనర్.





వేంపల్లె కదిలించే వార్త మే 06 వేంపల్లె గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణానికి నీటిని సరఫరా చేసే నాలుగు ప్రధాన విద్యుత్ మోటార్లు ఇటీవల సాంకేతిక కారణాలతో కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ సమస్యపై నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ బిటెక్ రవి తక్షణమే స్పందించి, యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేయించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదేశాల మేరకు, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పార్టీ నాయకుడు మొండోడు గౌస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.పాపాగ్ని నదిలో రెండు మోటార్లు,సాయిబాబా గుడి వద్ద ఒకటి, చింతలమడుగు పల్లి వద్ద మరొకటి. మొత్తం నాలుగు మోటార్లను సొంత ఖర్చులతో బాగు చేయించి, పునరుద్ధరించారు. బుధవారం సాయంత్రం ఈ మోటార్ల ద్వారా నీటి సరఫరాను పునఃప్రారంభించారు.ఈ సందర్భంగా రామమునిరెడ్డి మాట్లాడుతూ.వేసవి దృష్ట్యా ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకూడదన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా పైపులైన్ల సమస్య ఉన్నా లేదా నీటి ఎద్దడి తలెత్తినా, వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ప్రజలు త్రాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. బుధవారం శ్రీరామ్నగర్ గుట్టకు రెండు నీటి ట్యాంకర్లతో,నీరు తోలడం జరుగుతున్నదిఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొండోడు గౌస్, పసుపులేటి వీరభద్ర, మహమ్మద్, జబీబుల్లా, డక్కా రమేష్ గోగుల మారుతి దేరంగుల బాబు మేస్త్రీ రమణ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరమ్మత్తులు

- తూగుట్ల మధుకి కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు





పులివెందుల కదిలించే వార్త మే 6
పులివెందుల వెలమవారిపల్లె దారిలో మురికి నీరు డ్రైనేజ్ లీకేజీ సమస్య ప్రజల ఇబ్బందిని మున్సిపల్ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి పరిష్కరించారు. పులివెందుల వెలమవారిపల్లె దారిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లీకేజీ పరిస్థితి విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు మధుసూదన్ రెడ్డి అక్కడకి చేర్కొని అధికారులకు విషయాన్ని తెలియజేసి డ్రైనేజ్ క్లీనింగ్ టాంకర్ ద్వారా క్లియర్ చెయంచి మరియు దారిలో గుంతలను జెసిబి ద్వారా క్లియర్ చేయించారు. సమస్య పట్ల త్వరితగతిన స్పందించి తిరస్కరించడం పట్ల స్థానికులు మున్సిపల్ సిబ్బందికి మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మునికుమార్, మున్సిపల్ ఇంజనీర్, యమహా షోరూం చాంద్ బాషా, షైక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని విశేష స్పందన

- వైద్యుల సలహాలు తప్పనిసరిగా పాటించాలి
- శంకర్ నేత్రాలయ ఇన్చార్జ్ భాను ప్రకాష్





పులివెందుల కదిలించే వార్త అర్బన్ మే 6
పులివెందుల పట్టణంలోని స్థానిక బాకరాపురంలోని వెంకటప్ప మెమోరియల్ పాఠశాలలో కంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటిపుర చికిత్స కార్యక్రమానికి వారం రోజులపాటు విశేష స్పందన లభించిందని శంకర్ నేత్రాలయ ఇంచార్జ్ భాను ప్రకాష్ అన్నారు. బుధవారం కంటి పరీక్షలు చేయించుకున్న వారితో ఆయన సమావేశాన్ని నిర్వహించి సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ పుట్టపర్తి, కంభం తిరుమలరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఐదో తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటాకంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తిరుమల్ రెడ్డి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రలు, అద్దాలు, ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారు అద్దాలు నెలరోజుల పాటు గాలి తగలకుండా వాడాలన్నారు. ఇచ్చిన చుక్కల మందులను క్రమం తప్పకుండా కంటిలో వేసుకోవాలన్నారు. ఇక్కడికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని, భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు శంకర్ నేత్రాలయ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మే 11న వేంపల్లె ఐ టి ఐ లో జాబ్ మేళా.



వేంపల్లె కదిలించే వార్త మే 06
వేంపల్లె ఐ టీ ఐ లో ఈ నెల 11వ తేదీన సోమవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐ టీ ఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు తెలిపారు. బెంగుళూరు కు చెందిన ఇనోదయా ప్రిసెప్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు పలు మల్టీ నేషనల్ కంపెనీస్ కు హెల్పర్స్ ఆపరేటర్స్ ఇంజనీర్ ల కోసం అభ్యర్థులు ఎంపిక కోసం వేంపల్లె ఐటీఐ కి వస్తున్నారని 10వ తరగతి నుండి బీటెక్ వరకు నిరుద్యోగులు అయిన అభ్యర్థులు కు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. జీతం 18000 నుండి 27000వరకు ఉంటుందని వీటితో పాటు ఈ ఎస్ ఐ. పి ఎఫ్. కాంటీన్ ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా జిరాక్స్ కాపీ లు తీసుకొని రావాలని కోరారు. సోమవారం ఉదయం 10నుండి 1గంట వరకు ఇంటర్వ్యూస్ వుంటాయని ఐ టి ఐ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడ హాజరు కావచ్చని తెలిపారు.


# శ్రీ పాలేటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి.



వేంపలే కదిలించే వార్త మే 06 వేంపల్లి మండలం, ముత్తుకూరు గ్రామ పొలిమేరలో బుధవారం శ్రీ పాలేటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా, శాస్త్రోక్తం గా జరిగింది. రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,సుబ్బారెడ్డి, ఐచర్ రమణ, నర్రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వా హకులు ఉత్తమారెడ్డి, మస్తాన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సాంబశివుడు తులసి రెడ్డికి కాంగ్రెస్ నాయకులకు ఘన స్వాగతం పలికారు. తులసి రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. అటువంటి ఆధ్యాత్మిక కేంద్రమే శ్రీ పాలేటమ్మ తల్లి ఆలయం అన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు ఆలయ నిర్వా హకులను తులసి రెడ్డి అభినందించారు గ్రామదేవత పాలేటమ్మ తల్లి కరుణాకటాక్ష వీక్ష ణాలు గ్రామ ప్రజలపై ప్రసరించాలని కోరుకున్నారు పాలేటమ్మ తల్లి ఆశీర్వాదాలతో ముత్తుకూరు, పరిసర పల్లెల ప్రజానీకం సుఖశాంతులతో,శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# విజిల్ మోగిందిగీ విజయం అదిరింది

- విజయ్ దళపతికి శుభాభినందనలు
- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



పులివెందుల కదిలించే వార్త మే 6
తమిళనాడు శాసనసభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన విజయ్ దళపతి కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి ఇంత గొప్ప నాయకుడిగా ఎదగడం చాలా గర్వకారణం అన్నారు.తమిళనాడు ప్రజలకు సేవ చేయడం లోనూ, వారి నూతన పురోగతికి శ్రేయస్సుకు అర్థవంతంగా తోడ్పడటంలోనూ ఆయన చేసే కృషిలో సంపూర్ణ విజయం చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఆయన మీద ఎంతో విశ్వాసాన్ని పెట్టుకొని ఆయన ఏర్పాటు చేసిన పార్టీకి ఓట్లు వేయడం జరిగిందన్నారు. తమిళనాడులో విజయ్ విజిల్ మోగిందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు



పులివెందుల కదిలించే వార్త మే 6
పులివెందులలోని విజయ గార్డెన్లో బుధవారం జరిగినటు వంటి పో రెడ్డి కుటుంబ సభ్యుల వివాహానికి వైకాపా నాయకులు హాజరై వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాలలో భాగ ంగా వైకాపా విద్యార్థి విభాగం నాయకుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి తమ్ముడు ఆయనటువంటి యశ్వంత్ రెడ్డి చందన ల వివాహ వేడుకలు అత్యంత వైభవంగా జరగగా వైకాపా నాయకులు ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా పులివెందుల పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, వైకాపా పట్టణ ఉపాధ్య క్షుడు పార్లపల్లె కిషోర్, శ్రీనివాసులు రెడ్డి మరియు ఇతర వైకాపా శ్రేణులు హాజరై వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు వైసిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన భూమి రెడ్డి ఉమాదేవి



పులివెందుల రూరల్ కదిలించే వార్త మే 6
పులివెందుల పట్టణం, విజయ గార్డెన్స్ లో బుధవారం జరిగిన పోరెడ్డి రామకృష్ణా రెడ్డి కుమారుడి యశ్వంత్ రెడ్డి మరియు చందన ల వివాహ వేడుకలకు ఉమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన ఉమాదేవి నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ వేడుకల్లో ఉమాదేవితో పలువురు ఆప్యాయంగా పలకరించగా వారితో కొద్దిసేపు ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు




పులివెందుల కదిలించే వార్త మే 6

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి,మధు,గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ విద్యార్థుల ప్రతిభ

**- పాలిసెట్-2026 ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత**

**- ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్**



సింహాద్రిపురం కదిలించే వార్త మే 06:

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పాలిసెట్--2026 ఫలితాల్లో సింహాద్రి పురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు.మంగళవారం (మే 5) విడుదలైన ఈ ఫలితాల్లో కళాశాల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ పొందిన విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి సత్తా చాటారని ఉచిత శిక్షణలో పాల్గొన్న 131 మంది విద్యార్థులలో 75% శాతం మంది అర్హత సాధించారని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్ తెలిపారు.ప్రత్యేకంగా? టాప్ ర్యాంకర్లగా కోచింగ్ తీసుకున్న విద్యార్థినిలు ?అభినయ శ్రీ 4721 ర్యాంకు (హాల్ టికెట్: 5471010)?వెంకట పవిత్ర 5128 ర్యాంకు (హాల్ టికెట్: 5471009) నాగ హస్మిత 5321 ర్యాంకు (హాల్ టికెట్: 5471079) సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఎ.శివ శంకర్ ప్రత్యేకంగా అభినందించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ర్యాంకులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఎస్‌బిటిఇటి,ఆంధ్రప్రదేశ్ (మంగళగిరి) ఆధ్వర్యంలో నిర్వహించే వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెలలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులు తమ ఒరిజినల్ ధృవపత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రవేశాలు మరియు కౌన్సెలింగ్‌కు సంబంధించిన సందేహాల కోసం 9010222184 నంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.


# శ్రీ శ్రీ శ్రీ సీతారాముల దేవస్థానం భూమి పూజ ఆలయ కమిటీ



కడప మే 6 కదిలించే వార్త

కడప నగరం మన రాయల్ గార్డెన్స్, అరుంధతి నగర్ లో శ్రీ శ్రీ శ్రీ సీతారాముల దేవస్థానం పూజా కార్యక్రమాలతో భూమి పూజ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం ఈ సందర్భంగా ఆశేష జనము వచ్చి ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ శ్రీ సీత రాముల కృప కటాక్షం పొందనారు.ఈ కార్యక్రమం 9 గంటల నుంచి 10 గంటల వరకు జరిగింది. తదుపరి స్వామి వారి ప్రసాదము వితరణ జరిగింది.శ్రీ శ్రీ శ్రీ సీత రాములు దేవస్థానం నిర్మాణం నకు ప్రజల అందరు సహకరించగలరని ఆలయ కమిటీ సభ్యులు వినవించుకొన్నారు.

# మహిళలకు ఆల్హాదకరమైన స్విమ్మింగ్ పూల్



కడప మే 6 కదిలించే వార్త నగరంలోని రెండవ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఊరకొండ మల్లికార్జున స్విమ్మింగ్ పూల్ నిర్వాకులు శ్రీనివాస యాదవ్, వెంకటరమణ యాదవ్, సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నగరంలో మండిపోతున్న ఎండలకు ఎవరు తాళలేక పోతున్నారు. వాటిలో భాగంగా మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న నగరాలతో పోటీపడుతూ కడప నగరం కూడా అన్ని మహిళల కోసం స్విమ్మింగ్ పూల్ను హంగులతో ఏర్పాటు చేశారు. మహిళల భద్రతను ప్రాధాన్యతను మొదటి ప్రాముఖ్యంగా తీసుకొని స్విమ్మింగ్ పూల్ నడుపుతున్నారు ప్రజలందరూ వీటి వినియోగించుకోవాలని వారు కోరారు. కడప నగరంలో మహిళల కోసమే ప్రత్యేకమైన స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయం అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఇస్తున్న గౌరవం ఇలాంటి ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ ఇంచార్జ్ సుబ్బారెడ్డి బాలకొండయ్య సుబ్బరాయుడు యాదవ్, మన్సూర్ అలీ ఖాన్, మాజీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు డివిజన్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరాముని పై కొండా సురేఖ వ్యాఖ్యలు అహంకారపూరితం.

**- భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.**



వేంపల్లె కదిలించే వార్త మే 06

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శ్రీరాముని పై చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రియా తోటలో ఉన్న శ్రీరాముని ఆలయం ఎదురుగా భా.జ.పా నాయకులు కొండా సురేఖ చిత్రపటాలను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జైశ్రీరామ్ అంటే కోట్లాది మంది హిందువుల విశ్వాసం అని తెలిపారు. అలాంటిది కేవలం జైశ్రీరామ్ అంటే పైనుంచి నిధులు పడతాయా అని మంత్రి వ్యాఖ్యానించడం సబబు కాదని అన్నారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాలతో ఆటలాడిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోపాటు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కు పట్టిన గతి మీకు కూడా పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులు లేకుండానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ దేవుళ్లను కించపరచడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల అసలు నైజమని అన్నారు.శ్రీరాముని అపహాస్యం చేసిన కొండా సురేఖకు దేవాదాయ శాఖ మంత్రి గా కొనసాగే నైతిక అర్హత ఏమాత్రం లేదని అన్నారు.అత్యధిక మెజారిటీ కలిగిన హిందువుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన మీరు ఇతర మతాలను విమర్శించే ధైర్యం చేయగలరా అని ప్రశ్నించారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యాదర్శి విశ్వనాథరెడ్డి, మునగల రాము బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, సురేష్, లోకేష్ నాయక్, ఆంజనేయులు నాయక్, రెడ్డి నాయక్ లక్ష్మీదేవి, వీరయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధత చాటుకున్న పోలీస్ సిబ్బంది

**- మిస్సింగ్ కేసును 12 గంటల్లోనే ఛేదించిన సీఐ శ్రీరామ్ టీమ్**



పులివెందుల కదిలించే వార్త మే 06:

తమ విధి నిర్వహణలో పులివెందుల పోలీసులు మరోసారి సమర్థతను చాటుకున్నారు. పొరపాటున బస్సులో తారుమారైన ఆరున్నర తులాల బంగారు ఆభరణాల బ్యాగ్‌ను కేవలం 12 గంటల వ్యవధిలో రికవరీ చేసి,బాధితులకు అందజేయడం ద్వారా ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రొద్దుటూరు మండలం పోట్లదుర్తి గ్రామానికి చెందిన సంజీవ రాయుడు కుటుంబం బస్సులో హిందూపురం వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.వారి వద్ద ఉన్న బ్యాగ్ లాంటిదే మరొకటి పక్కన ఉండటంతో,వారు పొరపాటున వేరే బ్యాగ్‌ను తీసుకుని గోరంట్లలో దిగిపోయారు.తీరా బ్యాగ్ తెరిచి చూశాక అందులో తమ బంగారం లేదని గుర్తించి కంగుతిన్నారు. బాధితులు తొలుత కదిరి పోలీసులను ఆశ్రయించగా వారు పులివెందుల పోలీసులను సంప్రదించాల్సిందిగా సూచించారు.బాధితుల ఫిర్యాదు మేరకు పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ తక్షణమే స్పందించారు.కేసు దర్యాప్తు కోసం ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు నిశితంగా పరిశీలించారు.పక్కా సమాచారంతో గాలించిన పోలీసులు కేవలం 12



గంటల్లోనే ఆభరణాల బ్యాగ్‌ను ట్రేస్ చేశారు. 6.5 తులాల బంగారం సురక్షితంగా తమకు చేరడంతో బాధితులు ఉద్వేగానికి లోనయ్యారు. తమ సొమ్మును తక్కువ సమయంలోనే వెతికి పెట్టిన సీఐ శ్రీరామ్ మరియు సిబ్బందికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సమర్ధవంతంగా పనిచేసిన సిబ్బందిని సీఐ అభినందించారు.

# వధూవరులను ఆశీర్వదించిన వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త మే 6

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం బాల మహేంద్ర కళాంజలి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు బాల మునీంద్ర ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, ఆయిల్ మిల్ శ్రీరామ సుబ్బయ్య, సతీమణి రాధా, రమేష్, సింహం, ఇతర వైసీపీ నాయకులు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైన బంధం అని వారికి తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు అనంతరం వివాహ వేడుకల్లో పలువురు గంగాధర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించగా కొద్దిసేపు వివాహ వేడుకల్లో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బాల మునీంద్ర వివాహ బంధు మిత్రులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి**

కడప మే 6 కదిలించే వార్త

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి పేర్కొన్నారు. కడప నగరంలోని 13వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ ఏర్పాటుచేసిన ఓం శాంతినగర్ ఏ క్రాస్ రోడ్డు నందు నూతన రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం నగరంలోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేయ డమే కూటమి ప్రభుత్వ సంకల్పం. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టాము. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులతో కడప నగరం రూపురేఖలు మారుస్తామని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రెండవ డివిజన్లోని శ్రీనివాస యాదవ్ కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన ఉరకొండ స్విమ్మింగ్ పూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించి తగు జాగ్రత్తలు సూచనలు చేశారు. తన గృహంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతలు స్వీకరించారు.అర్హులందరికీ సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే కడప నియోజకవర్గంలోని అర్హులైన పేద ప్రజలందరికీ సీఎం సహాయనిది అందేలా చూస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు తన కార్యాలయంలో 15 మందికి రూ 5.95 లక్షల సీఎం సహాయ నిధిని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కడవ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు దాదాపు 900 మంది లబ్ధిదారులకు 10 కోట్ల రూపాయలను సీఎం సహాయనిధి నుంచి అందజేశామన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, సొంత డబ్బులతో వైద్యం చేయించుకున్న ప్రజలకు సీఎం సహాయ నిధిని అందించామన్నారు.



ఉమ్మడి జిల్లాలో కూటమి ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాలలో ప్రజలు దరఖాస్తు చేసుకున్న ప్రజలకు కూడా జోనల్కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి కి ఉన్న సత్సంబంధాలు బంధాల దృష్ట్యా సీఎం సహాయనిధికి సిఫారసు చేసి ఇప్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. తొలుత ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బారులో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వివిధ సమస్యలను విన్నవించుకోగా వాటి పరిష్కారానికి సంబంధించిన అధికారులకు పంపారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ అలీ ఖాన్. సుబ్బారెడ్డి రెడ్డయ్య యాదవ్. లోమడ మనోజ్. చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్. బోనం సిలాస్. టిడిపి డిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు సట్టి నరసింహులు శత జయంతి సందర్భంగా బృంద వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు పంపిణీ

కడప మే 6 కదిలించే వార్త

రెండవ ప్రపంచ యుద్ధం మరియు చైనా యుద్ధంలో పాల్గొన్న సైనికుడు,గొప్ప సంఘసంస్కర్త అయిన కీర్తిశేషులు సట్టి నరసింహులు శత జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు నేడు నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న బృంద వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా నరసింహులు కుమారుడు సట్టి భారవి మాట్లాడుతూ మా నాన్న దేశసేవ తో పాటు సుమారు 40 సంవత్సరాలు హోమియో వైద్యాన్ని ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రజలకు ఉచితంగా అందించారన్నారు.అంతేకాకుండా కడప ఎర్రముక్కపల్లి లోని శ్రీ జగన్మాత మారెమ్మ దేవాలయం ధర్మకర్తగా ఉంటూ ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారన్నారు.జ్యోతిష్య శాస్త్రం,హస్త సాముద్రికం,సంఖ్యాశాస్త్రం, కలర్ థెరపీ,మ్యాగ్నెటిక్ థెరపీ లాంటి ఎన్నో విద్యలను సొంతంగా నేర్చుకొని కుల మతాలకతీతంగా ప్రజలకు చేరువయ్యారన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు వారికి కూడా నరసింహులు జాతకం చెప్పారన్నారు. అదేవిధంగా నరసింహులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ సెల్ కడప జిల్లా కన్వీనర్ గా దళితులకు సేవలందించారని తెలిపారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి తో పాటు జిల్లాలోని అన్ని పార్టీల రాజకీయ నాయకులతో నరసింహులు కి మంచి సాన్నిహిత్యం ఉండేదని చెప్పారు.బృందావృద్ధాశ్రమ నిర్వాహకులు బాలసుబ్బయ్య, సుధారాణి, సుమంత్ సాయి లు మాట్లాడుతూ తమ ఆశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేసిన శ్రీ సట్టి నరసింహులు మెమోరియల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీ జగన్మాత




మారెమ్మ దేవాలయం సభ్యులు, శ్రీ పుష్పగిరి తీర్థక్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు సట్టి భాస్కర, సునీల్, సత్యనారాయణ గాంధీ,రాజా, వరప్రసాద్,ఎర్రు మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ధూప, దీప, నైవేద్యాలకు రూ. 5 వేల నుండి రూ.10 వేలకు పెంపు

**- త్వరలో "అక్షర గోవిందం"**

**- అలిపిరి వద్ద శాశ్వత యాగశాల**

**- విద్య, వైద్య సేవల విస్తరణ : టీటీడీ ఛైర్మన్ బీ ఆర్ నాయుడు**



తిరుమల కదిలించే వార్త 6 మే

తిరుమలలో అన్నమయ్య భవన్ లో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలుటీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీ ఆర్ నాయుడు అధ్యక్షతన బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. 1. తిరుమల ఆళ్వార్ ట్యాంక్ అతిథి గృహం సర్కిల్ నుండి బాట గంగమ్మ సర్కిల్ వరకు ఉన్న సర్వదర్శనం క్యూలైన్లలో రూ. 4.55 కోట్లతో అదనపు మరుగుదొడ్లు నిర్మించేందుకుఆమోదం. 2. తిరుమలలోని రోడ్లు, సర్కిళ్లకు కమిటీ సూచించిన ఆధ్యాత్మిక, పురాణ ప్రాశస్త్యం కలిగిన పేర్లను పెట్టేందుకు ఆమోదం. 3. టిటిడి బోర్డు విద్యా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు టీటీడీ విద్యా సంస్థలలో అత్యాధునిక మౌళిక వసతుల ఏర్పాటుకు అదనంగా రూ. 43.40 కోట్లు మంజూరుకు ఆమోదం. ఇప్పటికే గత బోర్డు సమావేశంలో రూ. 118 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మొత్తం కలిపి రూ. 161.40 కోట్లు కేటాయించాం. 4. తిరుమలలో నీటి వృధాను అరికట్టేందుకు, రోజు రోజుకు పెరుగుతున్న నీటి అవసరాల దృష్ట్యా గోగర్భం డ్యామ్ నుండి ఫిల్టర్ ప్లాంట్ వరకు రూ. 6 కోట్లతో దాదాపు 2 కిలో మీటర్ల మేర అదనపు పైపులైన్ ఏర్పాటుకు ఆమోదం. 5. టీటీడీ అవసరాల నిమిత్తం రూ. 44.20 కోట్లతో ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో-ఆప్టెక్స్ సంస్థల నుండి పట్టు వస్త్రాలు, దుప్పటాలు తదితరాలు కొనుగోలు చేసేందుకు ఆమోదం. 6. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలోని వర్ధనపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి రూ. 55 లక్షలు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదం. 7. సనాతన ధర్మాన్ని మరింత వ్యాప్తి చేసేందుకు తలపెట్టిన "అక్షర గోవిందం" కార్యక్రమంలో పాల్గొనే చిన్న పిల్లలకు పంపిణీ చేసే కిట్‌ను ఉచితంగా అందించేందుకు నిర్ణయం. 8. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు జిల్లా, పెరూర్ తాలూకాలోని శెట్టిపాళ్యం గ్రామంలో జీస్క్వేర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు టీటీడీకి రిజిస్టర్ చేసి ఇచ్చిన 19.43 ఎకరాల స్థలాన్ని టీటీడీలో విలీనం చేసుకోవడానికి ఆమోదం. 9. మహారాష్ట్రలోని నవీ ముంబైలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో త్వరలో మహా సంప్రోక్షణ జరుగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి ప్రభుత్వ అనుమతికై నివేదించాలని నిర్ణయం. 10. ముంబైలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చును టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ సౌరబ్ బోరా భరించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. 11. తిరుమలలోని వరాహస్వామి విశ్రాంతి భవనం - 1లో రూ. 3.61 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆమోదం. 12. తిరుపతిలోని అలిపిరి వద్ద రూ. 4.75 కోట్లతో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం కోసం యాగశాల నిర్మించేందుకు నిర్ణయం. 13. పద్మశ్రీ అవార్డు గ్రహిత డా. శోభారాజును టీటీడీ ఆస్థాన విద్వాన్‌గా నియమించేందుకు నిర్ణయం. 14. గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు మండలంలో ఉన్న అనంతవరంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 2.71 కోట్లతో రాజ గోపురం నిర్మాణానికి ఆమోదం. 15. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 36.95 కోట్లతో ఏడు అంతస్తుల మహా రాజ గోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి నిర్మాణానికి ఆమోదం. 16. ప్రస్తుతం తిరుమలలో కార్యాలయాలు వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. పాలనా సౌలభ్యం కోసం అన్ని కార్యాలయాలను ఒకే చోటు తీసుకొచ్చేందుకు నూతనంగా పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు నిర్ణయం. 17. సత్యసాయి జిల్లా లేపాక్షిలో నూతన కల్యాణ మండపం నిర్మించేందుకు ఆమోదం. 18. దాతల ప్రివిలేజెస్ కు సంబంధించిన విధి విధానాల ఏర్పాటు చేయడానికి టిటిడి బోర్డు సభ్యులతో కమిటి ఏర్పాటు చేసేందుకు నిర్ణయం. 19. ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని టీటీడీ స్వాధీనం చేసుకుని ఆలయం నిర్మించేందుకు ఆమోదం. 20. టీటీడీలో పని చేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ శ్రీవారి దర్శనం, లడ్డూ కార్డు జారీ చేయాలని నిర్ణయం. 21. టీటీడీ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ లో భాగంగా ఇప్పుడిస్తున్న రూ. 3 లక్షలకు అదనంగా మరో రూ. 2 లక్షలను రీఎంబర్స్మెంట్ చేసేందుకు ఆమోదం. 22. అలిపిరి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు అలిపిరిలోని శ్రీ వినాయకస్వామి ఆలయ సమీపంలో రూ. 4.25 కోట్లతో బస్సుల తనిఖీల కోసం శాశ్వత షెల్టర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం. 23. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 5000/- నుండి రూ. 10,000/- కు పెంచేందుకు నిర్ణయం. 24. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ పొందుతున్న వినికిడి లోపం గల 150 మంది పిల్లలకు ఉచితంగా వినికిడి యంత్రాలు ఇవ్వాలని నిర్ణయం. ఈ సమావేశంలో టీటీడీ ఈవో శ్రీఎం రవిచంద్ర, బోర్డు సభ్యులు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీ కే.వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పాలేటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**



వేంపల్లి కదిలించే వార్త మే 6

వేంపల్లి మండలం ముత్తుకూరు గ్రామం లో నూతనంగా నిర్వహించిన శ్రీ పాలేటమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు కమిటీ సభ్యుల



ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఉదయస్థమానే ఆలయ ప్రజా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీ అవినాష్ రెడ్డికి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అందమైన గ్రామ ప్రజలతో కమిటీ సభ్యులతో సమస్యల గురించి చర్చించారు.

# చెత్తాచెదారంతో ఉన్న ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించండి.

**- స్కూటర్ పై తిరుగుతూ పారిశుధ్య పనులు పరిశీలించిన ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 6 మే

తిరుపతినగరంలో చెత్తాచెదారంతో ఉన్న ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించాలని, లేకుంటే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులు, సిబ్బందితో కలసి వెళ్లి పరిశీలించారు. కొన్ని ప్రాంతాలకు ఇంచార్జి కమిషనర్ స్వయంగా స్కూటర్ పై వెళ్లి పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం వేయడం వలన అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. దీంతో దోమలు పెరిగి, అపరిశుభ్రతతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే శుభ్రం చేయాలని స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేదా జరిమానాలు విధించి శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. డ్రైనేజి కాలువల్లో చెత్త నిలబడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అక్రమ నిర్మాణాలను ముందే గుర్తించి అడ్డుకోవాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక



విభాగం అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట ఆరోగ్య శాఖ అధికారులు, ఏసీపీ లు, స్వర్ణ వార్డు కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# గంగమ్మకు కళాకారుల సారె - వర్షంతో కరుణించిన అమ్మవారు

**- తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లికి శ్రీ ప్రతాప్ స్వామి రాయలసీమ రంగస్థలి కళాకారులు సారె సమర్పించారు**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 6 మే



తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర మంగళవారం రాత్రి చాటింపుతో అంగరంగ వైభవంగా ప్రారభమైంది. కాగా ప్రతి సంవత్సరం గంగమ్మ జాతరకు రాయలసీమ రంగస్థలి కళాకారులు వేషాలు వేసుకొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి. ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీల ఆధ్వర్యంలో కళాకారులు వివిధ వేషాలు ధరించి అమ్మవారిని దర్శించుకున్నారుతిరుపతి గ్రామ దేవత శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు ప్రారంభం సందర్భంగా శ్రీశ్రీశ్రీ ప్రతాప్ స్వామి, నగర సంకీర్తన మండల సభ్యులు, రాయలసీమ రంగస్థలి కళాకారులు, నేరెళ్లమ్మ గుడి వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న కళాకారులకు గంగమ్మ దేవస్థానం ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్ లు సాదర



స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. కాగా కళాకారులు ధరించిన వివిధ వేషాలకు ముగ్ధురాలై సాక్షాత్తూ గంగమ్మే తిరుపతిలో భారీ వర్షం కురిపించి, వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించిందనడంలో అతిశయోక్తి లేదు. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ, రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కళాకారులు భాస్కరాచారి, కే ఎన్ రాజా, పొన్నాల జేజిరెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం చంగల్ రాయులు వాసు వెంకటరత్నం శ్రీకాంత్ మురళి ముని కృష్ణారెడ్డి కోదండపాణి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి గంగాధర్ శాంతిప్రియ జయమ్మ విజయ కుమారి అరుణమ్మ మోహన్ రామ్ రెడ్డి, బాల కళాకారులు పాల్గొన్నారు

# నిజామాబాద్ లో ఘనంగా కొప్పుల విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



కడప/నిజామాబాద్ మే. 6 కదిలించే వార్త

జిల్లాలోని కంఠేశ్వర్ లో గల ఉమాంగ్ ఆయుర్వేదిక్ నిలయంలో డిస్టిక్ ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్ ఆధ్వర్యంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ బర్త్ డే సంబరాలు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ గారు నిండు నూరేళ్లు అయ్యురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు. అలాగే ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సంస్థలో నూతన సభ్యత్వాల గురించి మాట్లాడడం జరిగింది. సంస్థ చేసే కార్యక్రమాల గురించి కూడా చర్చించడం జరిగింది . నిజామాబాద్ జిల్లాలోని సభ్యులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మానవ హక్కుల పరిరక్షణ కోసం, అంబేద్కర్ ఆశయ సాధన కోసం భారత రాజ్యాంగం, చట్టాలకు కట్టుబడి పని చేయాలనీ కోరారు. మీటింగ్ కు రాలేని సభ్యులు కొంత సమయం మన సంస్థకు కేటాయించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర క్రైమ్ అండ్ డ్రగ్స్ కంట్రోల్ ప్రివెన్షన్ సెల్ ఛైర్మన్ డా. వాగ్మోర్ సోపాన్ ,అడ్వకేట్ సుజిత్ కుమార్ ,రాజేంద్రప్రసాద్, ఉదయ్, పలువురు సంస్థ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.2.50 కోట్లు విరాళం



తిరుమల కదిలించే వార్త 6 మే

తిరుమలలో ఛైర్మన్ కార్యాలయంలో టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాకు చెందిన హిమాద్రి ఫౌండేషన్ నుండి రూ. 2.50 కోట్లు విరాళంగా అందాయి. బుధవారం తిరుమలలోని టీటీడీ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆ సంస్థ ట్రస్టీ అనురాగ్ చౌదరి, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకు విరాళం డీడీని సమర్పించారు. ఈ సందర్భంగా దాత శ్రీ అనురాగ్ చౌదరి కుటుంబ సభ్యుల దాతృత్వాన్ని టీటీడీ ఛైర్మన్ అభినందించారు. పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ నిధులు ఎంతో ఉపయుక్తమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ డాక్టర్ గుత్తా. మునిరత్నం 5వ వర్ధంతి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 6 మే తిరుపతిలో రాస్ సేవా నిలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. రాస్ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఎం. మమత శ్రీ మునిరత్నం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం మాట్లాడుతూ శ్రీ మునిరత్నం తుదిశ్వాస వదిలే వరకు సేవాగుణముతో పేదలు, మహిళలు, వికలాంగులు, రైతులు, అణగారిన వర్గాల వారి అభ్యున్నతికి యెనలేని కృషి చేశారని, వారి ఆశయ సాధనలో భాగంగా ఈ రోజు ఉచిత కంటి వైద్య శిబిరాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ లు, రక్తదాన శిబిరాలు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా జన శిక్షణా సంస్థాన్ ద్వారా టైలరింగు, బ్యూటీషియన్, ఆర్య వర్క్ నందు శిక్షణ పొందిన మహిళలు 60 మందికి సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగినది. అరవింద్ కంటి ఆసుపత్రి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 150 మంది లబ్ధిదారులను ఆపరేషన్ల కొరకు గుర్తించడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్కే ఎంటర్ప్రైజెస్ అధినేతలు శ్రీ బాలాజీ చౌదరి, వెంకటరమణ చౌదరి, రాస్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు

# తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి



తిరుపతి కదిలించే వార్త 6 మే

తిరుపతి గంగమ్మ గుడి ముక్కులు తీర్చుకున్న కమిషనర్ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్ తో కలసి ఏర్పాట్లను, సిసి కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి. కమిషనర్ వెంట తుడా ఎస్. ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి ఎస్ పి భక్తవత్సలం, అలయ ఈ.వో. జయకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## కమల్ అమృత్ వాణి- 127 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం. ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు. కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి. మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలవరుస్తుంది. కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం. మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ఒకే ఒక్క ఫోన్ కాల్.. 54 రోజులు నిర్బంధంలో.. బెదిరింపులతో రూ.40 లక్షల టోకరా..!



ఒకే ఒక్క ఫోన్ కాల్.. అతని నిర్బంధంలో నెట్టేసింది. అంతేకాదు ఫోన్ కాల్ ద్వారానే బెదిరింపులకు పాల్పడుతూ ఆ వ్యక్తి నుంచి ఏకంగా 40 లక్షల రూపాయల మోసానికి పాల్పడ్డారు కేటుగాళ్లు. ఈ సంఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే..ముంబైకి చెందిన ఒక ప్రైవేట్ కంపెనీ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు భయంకరంగా మోసం చేశారు. అతనికి ఫోన్ చేసి తాము ాాూ (ాాత్అ-ఎవతీతీశీతీఅంఎ ాానబ్ఘుస), చీ×ాూ (చీఫ్అశీఖ్శ్రీ ×అజవర్అస్త్రూఫ్అశీఅ ాాస్త్రవఅఎఎ) అధికారులమని నమ్మించి, దాదాపు రెండు నెలల పాటు అతడిని మానసికంగా వేధించి భారీ మొత్తాన్ని దోచుకున్నారు.ఏం జరిగింది?మొదటి ఫోన్ కాల్: బాధితుడికి ఒక గుర్తు తెలియని నంబర్ నుండి కాల్ వచ్చింది. అతని పేరు మీద ఒక పార్శిల్ ఉందనీ, అందులో డ్రగ్స్, నకిలీ పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని కేటుగాళ్లు భయపెట్టారు. అతనికి స్కైప్ (ాఎజూవ) కాల్ చేసి, తాము పెద్ద ఇన్వెస్టిగేషన్ అధికారులమని నమ్మించారు. కేసు విచారణలో ఉన్నందున ఎవరికీ చెప్పకూడదని, గది నుండి బయటకు రాకూడదని ఆదేశించారు. దీనినే 'డిజిటల్ అరెస్ట్' అని పిలుస్తారు. 54 రోజుల నరకం.. బాధితుడిని ఏకంగా 54 రోజుల పాటు వీడియో కాల్ ద్వారా నిరంతరం నిఘాలో ఉంచారు. అతను బయట ఎవరితోనూ మాట్లాడకుండా, పోలీసులకు ఫిర్యాదు చేయకుండా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేశారు.డబ్బు వసూలు: కేసు నుండి బయటపడాలంటే సెక్యూరిటీ డిపాజిట్ కింద డబ్బు చెల్లించాలని కోరారు. భయపడిపోయిన బాధితుడు విడతల వారీగా మొత్తం రూ.40 లక్షలను నిందితులు చెప్పిన వివిధ బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేశాడు.

## వేంపల్లెలో గాంధారి యోగ శిక్షణ ముగింపు - గురువుకు ఘన సన్మానం.





వేంపల్లె కదిలించే వార్త మే 06

వేంపల్లి చైతన్య స్కూల్‌లో గత ఆరు రోజులుగా నిర్వ హించిన గాంధారి యోగ విద్య శిక్షణా కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. 6నుండి 16సంవత్సరాల వయసు గల 25 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొని మానసిక శక్తి, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంకళ్లకు గంతలు కట్టుకొని కలర్స్ గుర్తించడం, సైకిల్ తొక్కడం,మోటార్ సైకిల్ తోలడం, ఒక మనిషి వాసన పసిగట్టి ఆ మనిషి ఎక్కడ ఉన్నా అతనిని పట్టుకోవడం పెంపొందించుకున్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఎన్ ఆర్ టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ కరెస్పాండెంట్ నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చిన గురువు, రిటైర్డ్ టీచర్ కవి వరప్రసాద్ రావుని పూల మాల, శాలువా, పండ్ల బుట్టలతో ఘనంగా సన్మానించారు. కవి వరప్రసాద్ రావు మాట్లాడుతూ గాంధారి యోగ విద్య ద్వారా పిల్లల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను వెలికితీసి, చదువులో రాణించేలా తీర్చిదిద్దడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, మానవతా వేంపల్లె మండల ప్రెసిడెంట్ యోగేశ్వర్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ చక్రపాణి రెడ్డి స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీకి మరో దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్

- శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

- రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి, 3వేల ఉద్యోగాల కల్పన





తిరుపతి రూరల్ కదిలించే వార్త 6 మే

శ్రీసిటీ తిరుపతి జిల్లాలో ఏపీకి అంతర్జాతీయ పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఏసీ తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్ గ్రామ్ లో తయారీ యూనిట్, హైదరాబాద్ లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఈ సంస్థ కలిగి ఉంది. ఏసీ తయారీరంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్.. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్ ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్ వీ ఏసీ(ఎాూజ), సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజాప్రభుత్వం కేటాయించింది. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్టెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్(క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వేంకటేశ్వర్, జేసి ఆర్. గోవిందరావు, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

- డేటా సెంటర్ల నుంచి.. మాన్యుఫ్యాక్టరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం
- గ్లోబల్ మాన్యుఫ్యాక్టరింగ్ హబ్ గా శ్రీసిటీ
- క్యారియర్ రాక ఏపీ, చంద్రబాబు విజన్ పట్ల నమ్మకానికి నిదర్శనం
- ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది
- 2027 నాటికి ఏసీల ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దుతాం
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

- తిరుపతి రూరల్ కదిలించే వార్త 6 మే- తిరుపతి జిల్లా- సత్యవేడు నియోజకవర్గం లో

శ్రీసిటీ డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్ లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్ కు శంకస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను ప్రారంభించడమే కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది.

### గ్లోబల్ మాన్యుఫ్యాక్టరింగ్ హబ్ గా శ్రీసిటీ

క్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి గారి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది.

### ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది

ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి



చేరుతుంది.

### డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి

డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఇవి లేకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనిచేయదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు పెరుగుతున్నకొద్దీ.. ఈ భాగాల కొరత కూడా పెరుగుతోంది. ఏపీ, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. మనం ఈ డేటా సెంటర్ల కాంపోనెంట్స్ తయారీలో కీలక సరఫరాదారులుగా మారితే.. అది భారతదేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. ఎకోసిస్టమ్ లో భాగంగా క్యారియర్ ఏపీని, శ్రీసిటీని ఎంచుకుంది. ఫార్మారంగంలో దేశం ఏవిధంగా అగ్రగామిగా మారిందో.. అదేవిధంగా డేటా సెంటర్ పరికరాల తయారీలో కూడా దేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. డేటా సెంటర్ కంపోనెంట్ తయారీ.. భారతదేశ తదుపరి ఫార్మా రంగం కావచ్చు.

### డేటా సెంటర్ల నుంచి.. మానుఫ్యాక్టరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం

ఈ రోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్ ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. ఈ ప్లాంట్ ద్వారా భారతదేశ హెచ్ వీఏసీ తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. బలమైన లోకల్ సప్లై చైన్ ఏర్పడుతుంది. నెక్ట్స్ జనరేషన్ డేటా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు బలం చేకూరుతుంది. ఈ విధంగా ఎకో సిస్టమ్ నిర్మిస్తాం. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి.

### 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఉమ్మడి ఏపీలో చంద్రబాబు 2020 విజన్ ను అందరూ విమర్శించారు. ఆయనను సరిగా అర్థం చేసుకోలేదు. చంద్రబాబు దార్శనిక నేత. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిని కచ్చితంగా సాధిస్తాం. భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారు



ఏపీకి ఉన్నారు. కసితో పనిచేసే టీమ్ ఉంది. శాసనసభ్యుల్లో 50శాతం మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు గారి విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయంగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీడ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి నాయుడు కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురు ఉన్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం.

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు.. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్ గా రూపుదిద్దుకుంటుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్జెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్(క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ జెసి ఆర్. గోవిందరావు, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్టు వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి వివరాలను సేకరించారు.



## జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.

# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..



సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుందని చెబుతున్నారు.

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝుఅతీశీఎశీ-అఎం.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.






# ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915



## ఎవరా గూఢచారి?

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ స్పై థ్రిల్లర్ కథాంశమిది. సంయుక్తా మీనన్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎవరికీ అంతు పట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. భారీ యాక్షన్‌తో పాటు థ్రిల్లింగ్ అంశాలతో సాగుతుంది. కల్యాణ్‌రామ్ భిన్న గెటప్స్‌లో కనిపిస్తారు. ఆయన లుక్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నాం' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.



## విద్యార్థిగా సూర్య

తమిళ అగ్ర హీరో సూర్య ప్రయోగాలకు పెట్టింది పేరు. కమర్షియల్ సినిమాలతో పాటు సామాజిక ఇతివృత్తాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి చిత్రాలు స్ఫూర్తివంతమైన కథాంశాలతో ప్రేక్షకాదరణ పొందాయి. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. వచ్చే వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో సుధా కొంగర దర్శకత్వంలో తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు సూర్య. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో 'ఆకాశం నీ హద్దురా' వంటి సూపర్‌హిట్ చిత్రమొచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం 1965లో తమిళనాడులో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ సినిమాలో సూర్య విద్యార్థి నాయకుడిగా కనిపిస్తారని సమాచారం.



## ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వానీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వానీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

## కేరళలో గుంటూరుకారం



మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'ధమ్ మసాలా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710